సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 8 డిసెంబర్ 2024 5 పేజీలు




# నిజాంసాగర్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం...

## పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం.
- టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నిజాంసాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన మంత్రి



**సూర్య కామారెడ్డి బ్యూరో**

వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టు ను శనివారం సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్ గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను (మిగతా 2లో)



### ప్రజల సౌకర్యార్థం

# ఎస్పీ ఆఫీస్ సెంట్రల్ కాంప్లెంట్స్

## - జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐ.పి.యస్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి , బాన్సువాడ డివిజన్ పరిదిలోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఫిర్యాదు ఉన్నచో సంబందిత పోలీస్ అధికారులను సంప్ర దించగలరని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ, ఐ.పి.యస్., ఆదేశాలు జారీచేయడం జరిగింది. అట్టి ఫిర్యాదుపై చర్యలు తీసుకోనియెడల సంబందిత సి.ఐకి అట్టి ఫిర్యాదు గురించి తెలియజేయగలరు. అక్కడ కూడా చర్యలు తీసుకోని యెడల సంబంధిత డి.ఎస్.పికి అట్టి ఫిర్యాదు గురించి తెలియ చేయగలరు. అక్కడ కూడా తగు చర్యలు తీసుకోనట్లయితే చివరికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సెంట్రల్ కాంప్లెంట్స్ సెల్ నెంబర్ : 87126 86142లి కు ఫోన్ కాల్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని సంప్రదించగలరు. ఇందుకోసం అన్ని పోలీస్ స్టేషన్స్ ముందు భాగంలో ఒక బోర్డు మీద సంబంధిత పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ పొందపరుచుతూబోర్డు రూపంలో ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఫిర్యాదు దారులకు సంబంధించిన ఏలాంటి ఫిర్యాదును అయిన సంబంధిత పోలీస్ స్టేషన్స్ యందు సంప్రదించగలరు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదతో మాట్లాడి వారి ఫిర్యా దును త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ, ఐ.పి.యస్.ఆదేశాలు జారీచేయడం జరిగింది.




# దేశ రక్షణ కోసం సైనికులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## - సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు.సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సీ సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్ తో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ (మిగతా 2లో)



# ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

**సూర్య మోర్తాడ్**

(వివరాలు 2లో)



# పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## - రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సూర్య నాగిరెడ్డిపేట్**



2లో

# పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## - రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.

**సూర్య నాగిరెడ్డిపేట్**



పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.ఆయన శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలిసి పోచారం ప్రాజెక్టు ను సందర్శించారు. పోచారం ప్రాజెక్టు ను సందర్శించేందుకు దూర ప్రాంతాల పర్యటకులు వస్తుంటారని, ఈ ప్రాజెక్టును పర్యాటకంగా ఎందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. మంత్రి ప్రాజెక్టు అందాలను తిలకించెందుకు గాను పర్తాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బోటును అధికారులు తెప్పించారు. ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు బోటులో షికారు చేసి ప్రాజెక్ట్ అందాలను తిరిగించారు.అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు పర్యటకు శాఖ ద్వారా రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావును అడిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయం వద్ద సుమారు 25 లక్షల రూపాయలతో త్రాగునీటి ట్యాంకు నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపడత మన్నారు. పోచారం ప్రాజెక్టు పర్యాటక రంగంగా అభివృద్ధి తోపాటు, లింగం పేట మండల కేంద్రంలోని నాగన్న బావి, తాండూర్ త్రిలింగేశ్వర ఆలయా న్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు, ఎల్లారెడ్డి ఆర్డీవో మన ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కిష్టయ్య , తాండూరు సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

**సూర్య మోర్తాడ్**



స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారి 25 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో రెండు లక్షల రుణమాఫీ చేసి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులు, మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. రెండు లక్షలకు పైగా ఉన్న రైతు రుణమాఫీ కూడా తొందరలో మాఫీ చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వరివేస్తే ఉరి అని చెప్పి రైతులను అయోమయంలో పడేసిందని, కానీ మా ప్రభుత్వం క్వింటాలు వరి ధాన్యానికి 500 అదనపు బోనస్ డబ్బులు చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచిందన్నారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తూ 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి సుమారు పదివేల రూపాయలు ఆదా అవుతుందన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి రైతుల మన్ననాలు పొందిన ప్రభుత్వం అన్నారు. సమీకృత గురుకుల విద్యాలయాల ఏర్పాటు ద్వారా విద్యా వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆహార, కాస్మోటిక్ బిల్లులు 40 శాతం పెంచి విద్యార్థుల సౌకర్యాలు మెరుగుపరిచామన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాలకు, పారిశ్రామిక వేత్తలకు రుణాలు పొందే విధంగా అవకాశం కల్పించామన్నారు. గతంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సమస్యల సుడిగుండంలో రైతులు ఎన్నో అవస్థలు పడ్డ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఎన్ఐసి జాతీయ సంస్థకు అప్పగించడం ద్వారా అవినీతిని పారద్రోల గలిగామన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో పాటు మంత్రులను, ఎమ్మెల్యేలను స్వేచ్ఛగా కలుసుకునే అవకాశం కల్పించామన్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా గతంలో ఐదు లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయాలు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 లక్షల వరకు పెంచామన్నారు. నియోజకవర్గానికి గాను 3500 నుండి 4500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వారి కుటుంబ పాలన వల్ల 10 సంవత్సరాల్లో వారి కుటుంబమే బాగుపడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసమే అనునిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజల బాధ్యత తీసుకొని ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు గంజాయి, రౌడీయిజం అరాచక శక్తుల ఆటలు కట్టించి నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉండేటట్లు చూడడంలో విజయం సాధించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ముందుకు వెళుతూ వారికి అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిల పనిచేస్తూ నియోజకవర్గం పరిధిలో కృషి చేస్తున్న తీరు చూస్తే చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మండల స్థాయి నాయకులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డి మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్ వినతి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి మొదటిసారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ని, ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కౌన్సిలర్లు ఘన స్వాగతం పలికారు, అనంతరం మంత్రి జూపల్లి కి ఎమ్మెల్యే మదన్ హన్ కు శాలువా తో సన్మానం చేశారు, అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావ్ కు మున్సిపాలిటీ సమస్యల ను వివరించారు అనంతరం వినతిపత్రం సమర్పించి ఎల్లారెడ్డి మునిసిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి ఎల్లారెడ్డిలో నెలకొన్నటువంటి సమస్యల పరిష్కారానికి సహకరించాలని వెనుకబడ్డ ఎల్లారెడ్డి ప్రాంతం ఇప్పుడిప్పుడే ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో అభివృద్ధి చెందుతున్న సమయంలో ఎల్లారెడ్డి మున్సిపాలిటీకి అధిక నిధులు కేటాయించాలని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కోరారు. అందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించే త్వరలోనే మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని రకాలుగా ధనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే మదన్మోహన్ కు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు తెలియజేశారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు

## నిజాంసాగర్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ., ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం సైనికులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, యం.దివాకర్ రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న నాయకులు

**సూర్య బిక్కనూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సంద ర్భంగా, ప్రజా పాలన విజయోత్స వాలలో భాగంగా శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దిపేట జిల్లా అక్బర్పేట్ మండలం కూడ వెల్లి రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ రామలింగేశ్వరుని దయ ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి. మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, కామారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఊరుదొండ నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంకం రాజు ఉన్నారు

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**సూర్య మాక్లూర్**

పోయిన సెల్ ఫోన్ ను వెతికి పట్టుకున్న పోలీసులు శనివారం బాధితునికి అప్పగించారు.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సాట్లాపూర్ తండాకు చెందిన బాధవత్ రవీందర్ సెల్ ఫోన్ పోయిందని గత నెలలో మాక్లూర్ ఠాణాలో పిర్యాదు చేయడం జరిగింది.వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుడి పేరు,చిరునామా,గుర్తింపు పత్రం,ఓటీపీ కోసం ఫోన్ నంబరు ను ఫిర్యాదులో పొందుపర్చాలని సూచించారు.ఆయా వివరాలతో పోర్టల్లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి,ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.ఐఎంఈఐ నంబరు సహాయంతో సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి తిరిగి అప్పగించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అజ్మాత్ పాల్గొన్నారు.



# నాగన్న మెట్ల బావికి పూర్వ వైభవం తెచ్చి పర్యటక కేంద్రంగా కేంద్రంగా తీర్చిదిద్దుతా

## -పర్యటక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సూర్య, లింగంపేట్-**



లింగంపేట్ నాగన్న మెట్ల బావిని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని పర్యటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.ఆయన శనివారం లింగంపేట మండలం కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఉన్న నాగన్న మెట్ల బావిని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షట్కర్ తో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 సంవత్సరాల చారిత్రాత్మక కట్టడంమైన మెట్ల బావని కాపాడాలని అధికారులకు సూచించారు. మెట్ల బావి విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. మెట్ల బావి అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.బావి ప్రాంతంలో పార్కును ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రాచిన కట్టడాలైన మెట్ల బావి పునరుద్ధరించి అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్,జిల్లా కలెక్టర్,రైన్ వాటర్ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సభ్యులకు,మండల అధికారులను ఆయన అభినందించారు.ఇందిరా క్రాంతి పథకం తరపున ఏర్పాటుచేసిన గిరిజన దుస్తులను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి లింగంపేట్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనకు మంత్రి జూపల్లి కృష్ణారావు శాలువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.వీరి వెంట కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, లింగంపేట్ ప్రత్యేక అధికారి సురేందర్, ఎండిఓ నరేష్,తహసిల్దార్ నరేందర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలా శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్, టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దయన్, ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,మాజీ శ్రీలత సంతోష్ రెడ్డి,దిశ కమిటీ మెంబర్ రాజు దేశుముఖ్,ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా,వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన పిఓడబ్ల్యు -పివైఎల్ బృందం

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం పి ఓ డబ్ల్యు , పీవైఎల్ బృందం ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చేరిన ఇన్ పేషంట్లతో మాట్లాడి వైద్య సేవలు ఏ మేరకు అందుతున్నాయనే విషయంపై ఆరా తీశారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యు. గోదావరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆస్పత్రిలో పరిశీలిస్తున్న సమయంలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. పూర్తిస్థాయిలో సంబంధిత డాక్టర్లు లేకపోవడం, బదిలీపై వెళ్లిన నర్సుల స్థానంలో భర్తీ చేయకపోవడం వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందడం లేదని తెలిపారు. అదే కాకుండా పేషెంట్లు రక్త పరీక్షలు చేసుకోవాలంటే సరైన పరికరాలు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించినట్లు చెప్పారు. ప్రతి పేషెంట్ ను క్షుణ్ణంగా పరిశీలించి తగు మందులు ఇచ్చే సిబ్బంది అందుబాటులో లేక పోయేసరికి ఆసుపత్రికి వెళ్లే వారి సంఖ్య రోజు రోజుకు తగ్గుతూ వస్తుందన్నారు. కాగా ప్రగతి శీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అనిస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్లను నర్సులను ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులతో వస్తున్న పేషంట్లకు మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లకు నర్సులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటే వారు ధైర్యంగా విధులు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఇక ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫీజు నియంత్రణ లేకపోవడంతో పేషంట్ల నుండి అధికంగా డబ్బులు గుంజుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకొని ఫీజు నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. ఆస్పత్రి పరిశీలన బృందంలో వి.సత్తేక్క, జీ.జమున, నర్సక్క, పి. రమా, గంగామణి, దయాల్ సింగ్, హరీష్, జి. కిషన్, జి. అరవింద్, పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపిన పోలీసుల వేకప్ వింటర్ రన్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని స్థానిక బిటిఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూని వర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణం నుండి శనివారం ఉదయం డి.ఎస్.పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 2.5 కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని 80 మంది పోలీస్ సిబ్బంది, దక్షిణ ప్రాంగణ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ సిబ్బందిలో, విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపేందుకు వేకప్ వింటర్ రన్ నిర్వహించడం జరిగిందని, రన్ ద్వారా పోలీసులు, విద్యార్థులు యువతలో స్నేహపూరిత వాతావరణం నెలకొనాలని ఉద్దేశంతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్, దోమకొండ, బిబిపేట్, రాజంపేట పోలీస్ సిబ్బంది, దక్షిణ ప్రాంగణ విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాల వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించిన శివతాండ విద్యార్థులు

**సూర్య-నవీపేట్**



మండలంలోని శివతాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిజామాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఇన్స్పైర్ ,రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ.. బాల వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థులు తిలకించడం వలన విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల పట్ల అభిరుచి పెరగడమే కాక సైన్స్ పట్ల మక్కువ, పరిశీలన శక్తి పెరగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, పావని, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో డ్రైవర్‌ల రాస్తా రోకో

**సూర్య నవీపేట్**



ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శనివారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ లు బాసర రహదారి పై రాస్తా రోకో చేపట్టారు.ఈ సందర్భంగా యునియన్ అధ్యక్షుడు ఫకీరా నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో హామీలిచ్చిన అధికార పార్టీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆటో డ్రైవర్లను విస్మరించి మోసం చేసిందన్నారు.ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును నెలకొల్పడంతో పాటు నెలకు రూ.1,000 ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అర్జున్,సమీర్, శేర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చూపిస్తాం

**సూర్య బిక్కనూర్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చూపిస్తామని, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ చెప్పారు. శనివారం మండలంలోని బస్వాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన శ్రీరామ్ వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు సైనికుల్లా పనిచేసే గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధిరాములు, తుడుం జీవన్, ఎల్లం, లోకేష్, చందు పార్టీ నాయకులు ఉన్నారు

## సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య రెంజల్**



గ్రామాలలో చేపట్టే ఇందిరమ్మ గృహాల సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ సూచించారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఇందిరమ్మ గృహాల కేటాయింపులో గ్రామస్థాయిలో ఉండే వారి యొక్క నివేదిక సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి సర్వేలో వారి యొక్క పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో నమోదు చేసే ప్రక్రియపై శిక్షణను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపర్డెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ హైమద్ పంచాయతీ కార్యదర్శుల పాల్గొన్నారు.

## గెలుపు ఓటమీలను సహజంగా తీసుకోవాలి

**సూర్య రెంజల్**



క్రీడల్లో గెలుపు, ఓటములను సహజంగా తీసుకోవాలని మండల తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ అన్నారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలో గ్రామస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా, మైనార్టీ, మోడల్ స్కూల్ చెందిన విద్యార్థులతో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు క్రీడా పోటీలలో గెలుపు ఓటమిలను సహజంగా తీసుకోవాలని సూచించారు. గెలుపు లక్ష దిశకు అడుగుతే, ఓటమి కూడా ధైర్యానికి మరో అడుగ్గా తోడ్పాటున అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపర్డెంట్ శ్రీనివాస్ ఎంపీ ఓ రఫీ హైమాద్, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ప్రవీణ్, శ్యామల, భాగ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**సూర్య బిక్కనూర్**



క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. అలాగే మండలంలోని జంగంపల్లిలో సీఎం కబ్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనాథ్, పిడి నరసింహారెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## కౌలాస్ కోటను సందర్శించిన మంత్రి జూపల్లి

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన కౌలాస ఖిల్లాను పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలాస్ ఖిల్లా (కోట)ను ఎంఎల్ఏ తోట లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, తదితరులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం సందర్శించారు. కోటలోని ప్రాముఖ్యత కలిగిన ఆనవాళ్లపై మంత్రి ఆరా తీశారు. కోటను తిలకించేందుకు నిత్యం పర్యాటకులు వస్తుంటారని, సెలవు దినాల్లో పర్యాటలకు సంఖ్య రెట్టింపుగా ఉంటుందని, మూడు రాష్ట్రాల ( కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ ) సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఎంతో ప్రసిద్ధి చెందిన కౌలాస్ కోట ఇప్పటికీ చెక్కు చెదరలేదని, ఈ కోటను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి, నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వరి నారుపై చలి ప్రభావం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## - వ్యవసాయ అధికారి. నదిమొద్దీన్‌జి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం యాసంగిలో చలి ప్రభావం అధికంగా ఉండటం వల్ల వరి నారు పై ప్రభావం చూపే అవకాశాలున్నాయని, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వరి నారు పై చలి ప్రభావం పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై మండల వ్యవసాయ అధికారి నదిమొద్దిన్ శనివారం సూర్య తో తెలిపారు ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు చెప్పే సూచనలను రైతులు పాటిస్తే వరిణాలను కాపాడుకోవచ్చు అని ఆయన అన్నారు ఆయన మాట్లాడుతూ. ఎల్లారెడ్డి మండల పరిధిలో పలు గ్రామాల్లో వేసిన వరి నారు మడులను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడారు. చలి ప్రభావం వల్ల నారు మడుల్లో నారు ఎదగక పోవడం, వరి నారు ఆకులు పసుపు మరియు ఎరుపు రంగులోకి మారడం జరుగుతుందన్నారు. కొన్నిసార్లు వరి నారు ఎండిపోయే అవకాశాలున్నాయన్నారు. ఇందుకు



గాను రైతులు కొన్ని పద్ధతులు పాటిస్తే వరి నారు నుకాపాడుకోవచ్చునన్నారు. ఇందులో ముఖ్యమైన కొన్ని విషయాలను సూచించారు. వరి నారు మడిలో పెట్టిన నీటిని ప్రతి రోజు సాయంత్రం వేళలో తీసివేయాలన్నారు. మరుసటి రోజు పగటి పూట వెచ్చటి నీరు పెట్టాలన్నారు. అంతేగాకుండా ఒక అడుగు ఎత్తు గల వెదురు బద్దలను తీసుకొని వరి మడి చుట్టు సన్నటి ప్లాస్టిక్ షీట్ ను అమార్చాలన్నారు. అమర్చిన ప్లాస్టిక్ షీట్ ను మరుసటి రోజు తీసివేయాల న్నారు. ఒక్కోసారి జింకు లోపం వల్ల వరి నారు ఆకుల పై తుప్పు మచ్చలు ఏర్పడినప్పుడు జింకు సల్ఫేట్ 2 గ్రాములు తీసుకొని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. వరి నారు ఆరోగ్యంగా పెరగడానికి నారు మడిలో యూరియా మాంకోజెబ్ ను తీసుకొని మిశ్రమంగా మందును కలిపి పిచికారి చేస్తే వరి నారు ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. ఇదిలాఉండగా కాండం తొలుచు పురుగు భారీ నుండి కాపాడుకోవడానికి కార్బోపురాన్ 3జి గుళికలు ఒక ఎకరాకు సరిపడే నారు మడికి ఒక కిలో చొప్పున చల్లాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉంటే అగ్గి తెగులు తగలకుండా ముందుగా ట్రై సైక్లోజల్ 0.6 గ్రాములు తీసుకొని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని వ్యవ సాయ అధికారి స్పష్టంచేశారు. ఏవైనా సందేహాలు, అనుమానాలు, సూచనలు కావాలనుకుంటే రైతులు మండల వ్యవసాయ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సూర్య రెంజల్**



నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. శనివారం రెంజల్ మండలలోని సాటపూర్ రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు సుమారు 10 లక్షల13 వేల రూపాయలను చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలోని ప్రతి ఒక్కరికి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలో ప్రతి సంక్షేమ పథకం ప్రజల కోసమే ప్రవేశపెట్టి వారికి ఆర్థికంగా చేయూత అందించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయ రెడ్డి, జవిదొద్దిన్, ధనుంజయ్, మోహన్, కాంగ్రెస్ కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షు ఎమ్ ఎల్ రాజు, బోధన్ డివిజన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తీక్, మండల యూత్ అధ్యక్షులు కిరణ్, నాయకులు రవి, పురుకాన్, రామచందర్, సురేష్ ,కుదుస్, సాయిలు, గంగారం, లింగారెడ్డి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు ఉన్నారు.

### కేజీబీవీ లో3.5 కోట్ల నిధులుతో నిర్మాణం అవుతున్న అదనపు గదులను పరిశీలన

### కేజీబీవీ విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి కేజీబీవీ పాఠశాలను శని వారం ఎమ్మెల్యే మదన్మోహన్ సందర్శిం చారు , 3.5 కోట్ల నిధులతో నిర్మాణం అవుతున్న అదనపు గదులను, పరిశీ లించారు ,పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాల, పరిసరాలను పరిశీలించి, విద్యార్థినిలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా , అని అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

## చరణ్‌నీ సన్మానించిన ఎమ్మెల్యే

**సూర్య, భీమ్‌గల్**

బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడుగా ఎన్నికైన చెపూర్ చరణ్ గౌడ్ ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఇటివలే జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ఎలక్షన్లలో చెపూర్ చరణ్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయాలని,ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్,జిల్లా యువజన నాయకులు ఓమాజీ నరేష్,వాక మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి,షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య కామారెడ్డి**



మహమ్మద్ అలీ షబ్బీర్ అడిగిన వెంటనే కామారెడ్డి పట్టణం డెవల ప్మెంట్ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ 28 కోట్లు మంజూరు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పాటలకు మున్సిపల్ ఆవరణలో పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియా, మున్సిపల్ కౌన్సిలర్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్,మరియు తోటి కౌన్సిలర్స్ మరి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లూరు విడుదల చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,షబ్బీర్ అలీకు ధన్యవాదాలు తెలియజేశారు.

### పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బ్యాంకుల్లో పొదుపు చేసుకోవాలి

### -స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ మన్నె కృష్ణ

**సూర్య, లింగంపేట్**



ప్రజలు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని ఎస్సీ ఎస్టీ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ మన్నె కృష్ణ అన్నారు. ఆయన శనివారం లింగంపేట్ మండల లోని మోతే గ్రామంలో ఏర్పాటు చేసిన జన సురక్ష క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థల్లో కాకుండా ప్రభుత్వ బ్యాంకుల్లో పొదుపు చేసుకోవడం కారణంగా మనం దీర్ఘకాలిక లక్ష్యాలను చేరుకుంటామన్నారు.సామాజిక భద్రత పథకాలైన టువంటి పిఎంజె, జేబీవై,పీఎంఎస్బివై, ఆపే,ఎస్ఎస్వై,లలో ప్రజలందరూ ఇన్సూరెన్స్ ను కలిగి ఉండాలన్నారు. వీటి ద్వారా కుటుంబ యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని పేర్కొన్నారు.అనంతరం సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకుల పేరుతో సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేస్తే ఓటిపిలు చెప్పవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ టీజీబీ బ్యాంక్ మేనేజర్ ఆర్ముగం,మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## రైలు కిందపడి ఓ వ్యక్తి మృతి

**సూర్య కామారెడ్డి / రాజంపేట**

రైలు కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కామారెడ్డి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. తలమడ్ల గ్రామ రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం రైలు కింద పడి ఓ వ్యక్తి మృతి చెందగా రైల్వే ఉద్యోగులు తలమడ్ల రైల్వే స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించారు. స్టేషన్ మాస్టర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. మృతుడు రాజంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన నుల్గొండ శ్రీనివాస్ (45)గా గుర్తించి కుటుంబసభ్యులకు విషయం చేరవేశారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కలరు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని రైల్వే పోలీసులు తెలిపారు. నుల్గొండ శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని, దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సివుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు.

### సైన్స్ ఫెయిర్‌లో జిల్లా ప్రథమ

## బహుమతి అందుకున్న ప్రతీక్ గౌడ్,సాత్విక్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలం కేంద్రానికి చెందిన నాతి ప్రతీక్ గౌడ్,సాత్వికులు సైన్స్ ఫెయిర్‌లో జిల్లా ప్రథమ బహు మతి అందుకున్నట్లు లింగంపేట్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు వహీద్ సిద్ధికి తెలిపా రు.శుక్రవారం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో లింగంపేట్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు జిల్లాలోనే ప్రథమ బహుమతి అందు కున్నారన్నారు.సైన్స్ ఫెయిర్ లో జిల్లాలోని 150 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా అందులో వీరికి రవాణా,కమ్యూనికేషన్ అనే అంశంపై నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రథమ బహుమతి రావడం జరిగిందన్నారు. మండలంలోని పలువురు అధ్యాపకులు మండల విద్యాధికారి షౌకత్ అలీ విద్యార్థులను అభినందించారు.

## దొంగిలించిన సెల్ ఫోన్లు అప్పగింత

**సూర్య కామారెడ్డి**




దేవునిపల్లి పిఎస్ పరిధిలో గత మూడు నెలల కాలంలో పోగొకొట్టుకున్న మొబైల్ ఫోన్ల పై దరఖాస్తు ఇవ్వగా వాటిని సీఈఐఆర్ ఆప్ ద్వారా ట్రేస్ చేసి ఈరోజు 8 మందికి వారి ఫోన్లను అందజేయడం జరిగింది. వారి పేర్లు వరుసగా శ్రీనివాస్ చింతమాను పల్లి,క్రాంతి కిరణ్ గౌడ్ కామారెడ్డి,శంకర్ గర్గుల్ , లింగాయపల్లి సాయిలు, సుధాకర్ బ్రాహ్మణపల్లి, గుల్మార్ మహారాష్ట్ర, కనకయ్య బిచ్కుంద, ప్రమోద్ బిచ్కుంద వీరికి ఫోన్లో అందజేయడం జరిగింది ఎవరైనా తమరు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్టయితే వెంటనే CEIR ఆప్ ద్వారా అప్లికేషన్ ఇచ్చినట్లయితే వాటిని చేసి బాధితులకు అందజేయడం జరుగుతుంద ని దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు.

## మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం 500 కే సిలెండర్,గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్,2 లక్షల రుణమాఫీ,10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ వర్తింపు,50 వేలకు పైగా ఉద్యోగాలు అమలు చేసిందని తెలిపారు.అదే విధంగా మాక్లూర్ మండలానికి సుమారు 800 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని అన్నారు.సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం వల్ల మండలంలో చిన్న గ్రామమైన వల్లాభపుర్ గ్రామానికి 50 లక్షల బోనస్ వచ్చిందన్నారు.మండల వ్యాప్తంగా 5 కోట్ల సీసీ డ్రైనేజీలు,సీసీ రోడ్లకు త్వరలో నిధులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,విండో చైర్మన్లు అశోక్,శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు గంగాధర్ గౌడ్,దయాకర్ రావు,కలగడ్డ వినోద్, అరిఫ్, భామనిమోహన్,నాయకులు,కార్యకర్తలు,రైతులు,మహిళలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఒక వ్యక్తికి ఆన్లైన్‌లోన్ పేరుతో మోసం

### కేసు నమోదు చేసిన ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన ఉప్పరి పండరికి ఈ నెల 5వ తేదీ న ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి నీకు ధని ఫైనాన్స్ నుండి లోన్ మంజూరు అయినదని లోన్ కావాలంటే సంబధిత డాక్యుమెంట్స్ తో పాటు కొంత ఫీజు కట్టాల్సి ఉంటుందని తెలియజేయగా పండరి అది నమ్మి అట్టి గుర్తు తెలియని వ్యక్తికి మొత్తం 42,025 రూపాయలు పంపినాడని అయిన కూడా మరిన్ని డబ్బులు పంపమని వేదించటంతోపండరిమోసపోయానని గ్రహించి శనివారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపినారు.

## పంచాయతీల వారీగా పోలింగ్ డ్రాఫ్ట్ లీస్ట్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జిపి వారిగా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల లీస్ట్ ను విడుదల చేసి అతికించడం జరిగిందని ఎంపీడీవో నరేష్ తెలిపారు.వీరి వెంట ఎంపీఓ మలహరి ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలి.

## - జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ సంస్థ డైరెక్టర్ వెంకటలక్ష్మి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ సంస్థ డైరెక్టర్ వెంకటలక్ష్మి అన్నారు. మాచారెడ్డి కస్తూర్బ గాంధీ పాఠశాలలో న్యూట్రిషన్ ఫుడ్ సేఫ్టీ హెల్తీ ఫుడ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ., పాఠశాలలో వంట చేస్తున్న వ్యక్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు వండే విధంగా చూడాలని, వంట చేసే వ్యక్తులు చేతి గ్లావ్జులు, నోటి మాస్కులు, హెడ్ క్యాప్స్ వాడాలని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు బియ్యం, పప్పులు, తాజా కూరగాయలు పరిశుభ్రమైన నీటితో వంట చేసే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులకు మంచి ఆరోగ్యకరమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే వంట గదిలో వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అదేవిదంగా విద్యార్థులకు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని ఉపాధ్యాయులకు కోరారు. అలాగే ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు విద్యార్థులు వెంటనే ఉపాధ్యాయులకు చెప్పాలని, స్థానిక పీ హెచ్ సి సెంటర్ కి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలని అన్నారు. అలాగే విద్యార్థులు ఫుడ్ కమిటీ ద్వారా ప్రతిరోజు వంట ప్రదేశంలో ఎలా ఉంటుందో పరిశీలన చేయాలనీ అన్నారు. అలాగే విద్యార్థులు కూడా పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, మంచి విద్యను నేర్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోదించాలని అన్నారు. ఈ అవహగన కార్యక్రమంలో పాఠశాల జీ.యచ్.యం మైశకళ, ఉపాధ్యాయులు, వంట వ్యక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లికి పూల బోకే ను అందించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం తెలంగాణ మంత్రి (ఎక్సైజ్,పర్యాటక శాఖ) మంత్రి జూపల్లి కృష్ణారావు మొదటిసారిగా ఎల్లారెడ్డికి వచ్చిన సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ వారికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి సాధారణంగా ఆహ్వానించారు అనంతరం పూలగుచ్ఛం (బొకే) ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి ముచ్చటించారు, కార్యక్రమంలో ఆర్డిఓ మన్నె ప్రభాకర్ మాజీ జడ్పిటిసి సామెల్ , మాజీ ఎంపీటీసీ శకావతలి,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఇజ్రాయిల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్

**సూర్య ఇందూర్**



భారత రాజ్యాంగ నిర్మాత, దీనజన బంధువు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఇజ్రాయిల్ లో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆఫ్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తిలు వెలిగించి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా ఇజ్రాయిల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు నీరడి ప్రేమానందు(వెంకటాపుర్) గారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ లో ఉన్న అంబేద్కర్ వాదులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు, తరతరాలు గా ఊరికి దూరంగ అంటరాని బానిస బతుకులు బ్రతికిన జాతుల కు వెలుగులు పంచి బడుగు బలహీన ఆదివాసీ వర్గ ప్రజలకు హక్కులు కల్పించి ఆధిపత్య శక్తుల తో చివరి శ్వాస వరకు పోరాడి అందరివాడి గా చరిత పుటల్లో చిరస్థాయి గా అంబేద్కర్ నిలిచారని వారు కొనియాడారు. సాటి మనుషుల పట్ల హీనమైన రీతిలో సాగించిన దుర్మార్గ దురాచారాలను మంటల్లో తగలేసి భారత రాజ్యాంగం ద్వారా సమానత్వం ప్రసాదించిన ఆ మహనీయుని స్ఫూర్తి తో కుల, మత బేదా లు లేని సమ సమాజం కోసం కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆఫ్ ఇజ్రాయిల్ సభ్యులు, రతీష్ ,ఈర్గల సుమన్ కుమార్, ధీరజ్, జూల విజయ్ ,దయాలింగం, పోతె రాకేష్, జయ సూర్య , రాము, ,ప్రశాంత్ , సన్నీ, సవీన్,మహీపాల్, జైపాల్, ముత్తు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలను రెవెన్యూ మంత్రితో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తాం

### - మంత్రి జూపల్లి కృష్ణారావు

**సూర్య కామారెడ్డి 04**



కామారెడ్డి జిల్లా సిఐటియు జిల్లా కన్వీనర్స్ కె చంద్రశేఖర్ మంత్రి జూపల్లిని కలిసేందుకు జుక్కల్ నియోజకవర్గం పర్యటన సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావుకి రీప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మంత్రి జూపల్లిస్పందిస్తూ మి సమస్య గుర్తుంది రెవిన్యూ మంత్రి తో చర్చిస్తా లెటర్ ఇవ్వడంతో పక్కనేజిల్లా కలెక్టర్ఆశీష్ సన్వాన్ ఉండడంతో కలెక్టర్ తోటి కూడా చర్చించడం జరిగిందిVRA లు 80 రోజుల సుదీర్ఘ కాల సమ్మె పలితంగా గత ప్రభుత్వం Go no 81,85,ప్రకారం 20555 మంది VRA లను రెగ్యులర్గా చేసి ,అందులోనుండి 16758 మందికి ఆర్డర్ కాపీ లు ఇచ్చింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే 16758 మందికి ఎంప్లాయ్ ఐడీలు పే స్కేల్ అమలు చేసి వారి కుటుంబాలలో వెలుగులు నింపింది. GO ప్రకారంగా మిగిలిన 3797 మందికి ఆర్డర్ కాపీ లు ఇచ్చి మా కుటుంబాలలో వెలుగులు నింపాలని ప్రజా ప్రభుత్వాన్ని వేడు కుంటున్నాము. ఈ సమావేశం లో vra జిల్ల అధ్యక్షులు కె యాదవ్ లక్ష్మణ సురేష్ సాయిలు బాలయ్య షబ్బీర్ అలి పాల్గొనడం జరిగింది.

## మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి పూల బోకే ను అందించిన టీఎన్జీవోస్ ఎల్లారెడ్డి బృందం

**సూర్య ఎల్లారెడ్డి**



టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి టీఎన్జీవో నాయకులు, లచ్చిగారి మహిపాల్, స్వాతి ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఎల్లారెడ్డి అధ్యక్షులు , కార్యదర్శి వి. శరణ్, కోశాధికారి యు.రవీందర్, వైస్ ప్రెసిడెంట్-I జి.రాజా గౌడ్, వైస్ ప్రెసిడెంట్-II జై.శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ-II అభినవ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మహిళా డీ.స్వాతి పాల్గొన్నారు

## సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య రెంజల్**

గ్రామాలలో చేపట్టే ఇందిరమ్మ గృహాల సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ సూచిం చారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ఇందిరమ్మ గృహాల కేటాయింపులో గ్రామస్థాయిలో ఉండే వారి యొక్క నివేదిక సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి సర్వేలో వారి యొక్క పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో నమోదు చేసే ప్రక్రియపై శిక్షణను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపర్డెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ హైమద్ పంచాయతీ కార్యదర్శుల పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం.

### - ఇంటర్ విద్యా జిల్లా నోడల్ అధికారి షేక్ సలామ్.

**సూర్య నాగిరెడ్డిపేట్ 02**

ప్రస్తుత విద్యా సంవత్సరం 2024 - 25 లో జిల్లాలో ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఇంటర్ విద్యా జిల్లా నోడల్ అధికారి షేక్ సలామ్ అన్నారు. ఆయన శనివారం నాగిరెడ్డి పేట మండల కేంద్రంలోని సిద్ధార్థ ప్రైవేట్ జూనియర్ కళాశాలతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలను, మోడల్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో మొత్తం 86 జూనియర్ కళాశాలలు ఉన్నాయని, అందులో 18 ప్రైవేట్ కళాశాలలు ఉన్నట్టు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి డిసెంబర్ 1 వ తేదీ నుంచి 95 రోజుల పాటు విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నట్టు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో ఇంటర్ లో 38 శాతం ఫలితాలు సాధించగా, ఈ విద్యా సంవత్సరంలో 75 శాంతం కంటే అధికంగా ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తన్నట్టు ఆయన తెలిపారు. నాగిరెడ్డి పేట, నిజాంసాగర్, బీర్కూర్, బీబీపేట మండలాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సొంత భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌలాస్ కోటను సందర్శించిన మంత్రి జూపల్లి

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన కౌలాస ఖిల్లాను పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిది ద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలాస్ ఖిల్లా (కోట)ను ఎంఎల్ఏ తోట లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, తదితరులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం సందర్శించారు. కోటలోని ప్రాముఖ్యత కలిగిన ఆనవాళ్లపై మంత్రి ఆరా తీశారు. కోటను తిలకించేందుకు నిత్యం పర్యాటకులు వస్తుంటారని, సెలవు దినాల్లో పర్యాటలకు సంఖ్య రెట్టింపుగా ఉంటుందని, మూడు రాష్ట్రాల ( కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ ) సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఎంతో ప్రసిద్ధి చెందిన కౌలాస్ కోట ఇప్పటికీ చెక్కు చెదరలేదని, ఈ కోటను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి, నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు.



## బాల వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించిన శివతాండ విద్యార్థులు

**సూర్య-నవీపేట్**

మండలంలోని శివతాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిజామాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఇన్స్పైర్ ,రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలను శనివారం సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ.. బాల వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థులు తిలకించడం వలన విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల పట్ల అభిరుచి పెరగడమే కాక సైన్స్ పట్ల మక్కువ, పరిశీలన శక్తి పెరగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, పావని, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.